# ★ పెళ్ళిళ్ల పురాణం ★

[చిత్రగుప్తుడు.]

అరవిందాశ్రమ వాసిన్నీ, సర్వసంగ పరిత్యాగిన్నీ అయిన లక్కిరెడ్డిపల్లి వెంకటరామిరెడ్డి (చిన రామిరెడ్డి) గారి సోదరి శేషమ్మ, కావలవరపు జక్కా బలరామిరెడ్డిగారల, పుత్రపుత్రికలకున్నూ, జిల్లాలో ఎక్కువ భూవసతులు కలిగిన్న సుప్రసిద్ధులు కాకటి కోదండరామిరెడ్డిగారి సోదరులు వెంకురెడ్డిగారి పుత్రికకున్నూ, చిత్తూరు కెట్టమంచి రామలింగారెడ్డిగారి స్థానికస్థానికి చేరినవారున్నూ, అంటే మన రేపాల పట్టయ్య వియ్యంక వర్గానికి చెందినవారున్నూ, అయిన గవర్నర్ మిలిటరీ సెక్రెటరీకిన్నీ ఈ 3 వ తేదీ నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయమున రెండు పెండ్లిళ్ళు ఏక సమయమున జరిగినవి.

జక్కా బలరామిరెడ్డిగారి పుత్రులు వెంకట సుబ్బారెడ్డిగారికి, కాకటి వెంకురెడ్డిగారి పుత్రిక కామాక్షీదేవికిన్నీ; బలరామిరెడ్డిగారి తనయ సుగుణాదేవిని గవర్నరు మిలిటరీ సెక్రెటరీ మేజర్ సి. యస్. రెడ్డి (కెట్టమంచి శివానందరెడ్డి) గారికిన్నీ వివాహం వైభవోపేతంగా జరిగింది.

శివానందరెడ్డిగారికి ముందు రిజిస్టర్డు వివాహమున్నా, పిమ్మట హిందూ సాంప్రదాయం ప్రకారం మంగళ సూత్రధారణాదుల పద్ధతిగానున్నూ, జక్కా వెంకటసుబ్బారెడ్డిగారి వివాహం కేవలం హిందూ సాంప్రదాయమునను సరించిన్నీ జరిగినవి.

వివాహము జరిగినది పవిత్రమూర్తి, భారత పిత గాంధీజీ ధర్మపత్ని పేర స్థాపించిన కస్తూరిదేవి విద్యాలయములో; కల్యాణవేదికా ఆకాశమంత ఎత్తున నిర్మింపబడిన అలంకారయుక్తమైన పెద్దపందిరిలో; యాజమాన్యమా బంధుమిత్ర ప్రియుడు [illegible] జక్కా పట్టాభిరామిరెడ్డి గారిది; అధ్వర్యమా రొట్లవారి కుటుంబీకుల వితరణ విధివములక్రింద; సదస్యులా వితరణ దానశీల సారస్వతప్రియులు లక్కిరెడ్డిపల్లి రామిరెడ్డి, మంత్రి గోపాలరెడ్డి, ఏ. సి. రెడ్డి మున్నగు ప్రముఖులు; వివాహితులా విద్యావంతులు అధికార సమన్వితులు; ఇచ్చి పుచ్చుకొన్నవారా ఒక పక్క ధనాఢ్యులు, ఒకపక్క భూస్వాములు; చదివించిన కట్నాలా భూమ్యాకాశాంతరాలు దద్దరిల్లి పోయేవి. ఇక వివాహము విజయవంతంగా అమోఘంగా జరిగిందని వేరే చెప్పనవసరంలేదు.

కాకటి కోదండరామిరెడ్డిగారు తన అన్న బిడ్డ కామాక్షీదేవిని కనకసంపన్నయుక్తంగా దీవించి యాభైవేల రూపాయలు కట్నకాన్కలము (కాగితాలమీద ముద్రించిన కరెన్సీనోట్ల రూపేణా) చదివించిరి.

జక్కా బలరామిరెడ్డిగారు తన అల్లుడు మేజర్ శివానందరెడ్డిని ఆశీర్వదిస్తూ 20 వేల రూపాయలున్నూ, సుగుణాదేవియగు తన కొమార్తెను ఆశీర్వదించి 80 వేల రూపాయలున్నూ చదివించిరి. ఈ మొత్తాలను చూచి అందరూ గుండెలు బాదుకొన్నారు. ఉన్నవాళ్ళు ఉన్నవాళ్ళకు పెట్టినారే చిన్నవారి కెందుకీ ధర్మాశ్చర్యములు అంటే, యీ అనుకరణ వైపుకు క్రిందవరకు ఆపాదించి మధ్యతరగతి కుటుంబాలను ధ్వంసం చేస్తుందనే ఆవేదనే గానీ, లేదా యువకులు పరమానందాంతరంగ భరితులు కావలసినదే.

ఆక్షేపించేవారికి అంతాలు సుబ్బారాయుడింటి పెళ్ళిమొదలు అధిక కుటుంబములవరకు తప్పులు దొరక్కపోవులేండి. ఈ పెండ్లిలో కూడా చిన్నచిన్న లోపాలు ఎన్నైనా వుండవచ్చు. సుగుణాలుంటే అసలువారిక్రింద జమకట్టండి. తప్పులుంటే అధ్వర్యముచేసినవారి లోపాలక్రింద ఖర్చువ్రాయండి.

కుల్లా, మొత్తం, పెరళి, టోటల్ గా లెక్కిస్తే పదుగ్గిపలలో ఎవరికెప్పుడయినా పుష్పకే అధిక్యమివ్వవచ్చు. దాన్ని వంటవాళ్ళమీద త్రోసేదానికంటె పుప్పుకు ప్రాధాన్యమిచ్చిన లవణాధిపతి గాంధీగారికె అత్తసేతోస్తే పోతుందిలెండి!

సాయంత్రం టీ పార్టీ నేషనల్ లాడ్జివారి యాజమాన్యమేనంటే, దాని పాకాలనుగూర్చి ప్రత్యేకంగా చెప్పపనిలేదు.

## డ్యాన్సు

కుమారి వైజయంతిమాల లాస్యం 16 వందల రూపాయల విలువచేయదగినదే. లలితా పద్మినుల కంటే కొంత మెరుగేనన్నారు అందరు. ఇప్పటికే పాడుగైంది-క్షమించండి.

* * *

మన డిప్టీకలెక్టర్ యస్. వెంకటాచలం నాయుడుగారి కుమార్తె వివాహంలో బహూకరణాలు బంధువుల వల్లనేగాని క్రింది అధికారుల వల్ల తదితరులవల్ల స్వీకరింపబడవని బహిరంగంగా చాటినందుకు అభినందనాలు. ఇది లక్కిన ఉద్యోగులకు మార్గదర్శకమగుగాక.

---


ఒకటీ, రెండూ, కాదు!!

అనేకరకాలు

★

1. ఇంగ్లీషు ఆర్గండి ప్రింటెడుచీరెలు.
2. మైసూరు జార్జెట్ చీరెలు.
3. సిల్కుచీరెలు రకాలు.
4. కాలికో – ప్లెయిన్ – ప్రింటెడ్ రకాలు.

ఎన్నోరకాలు కొత్తగావచ్చినవి

* *

ది భారతీమార్టు లిమిటెడ్

మద్రాసు నెల్లూరు

# నెల్లూరు నలుచెరగుల్లో

—విమర్శకుడు—

కావలి:- ఎన్ని పర్యాయములడిగినా కార్య నిర్వాహకులు లెక్కలు చెప్పడంలేదు. ఇంకా అల స్యం చేసినయెడల, ఈ కావలిలో కుంభకోణం జరిగిందని ప్రతివాళ్ళు బహిరంగపరచ వలసివస్తుంది సుమా!

* * *

నెల్లూరుజిల్లా అర్థ సంవత్సరపు ఇరిగేషను కాన్ఫరెన్సు 17-8-49 ఉదయం 10 గంటలకు కలెక్టరాఫీసులో జరుగును. రైతుప్రతినిధులకు సంబంధించిన విషయములు చర్చించబడును.

* * *

జలదంకి:- 3 వ తేది రాత్రి కోవూరులో సీట్లకు [illegible] అడిగితే యివ్వలేదని అచట [illegible] భార్యజనము కోపతాపని పోలీసుకు రిపోర్టు.

ఇది "సప్తవ్యసనశాస్త్రం, అష్టాధ్యాయ [illegible] మూడవశ్లోకం" ప్రకారం తప్పుకాదు - కా బోదు.

* * *

కో:- మన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ట్రాన్సుఫర్ సందర్భంలో ఒకటోతేది సాయంత్రం కొందరు రైతులు వారికి టీ యిచ్చి గౌరవించారు.

## గూడూరుకు యిద్దరు మంత్రులరాక.

9—8—49

గూడూరు పంచాయతీబోర్డు ఆఫీసు భవన శంకుస్థాపన స్థానికపరిపాలనమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిచే; బస్‌స్టాండు, రస్టుహౌసుల శంకుస్థాపన ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారిచే గావింపబడును. బహిరంగసభ ఆరోజు సా॥ 5 గంటలకు [illegible].

అధికారులకు యిట్టివి కూడదని హెచ్చరికచేస్తున్న రాఘవయ్య యం. ఎల్. ఏ. గారి ఆధ్వర్యంలో పనిచేసుకొన్నా కే అవి కొందరాక్షేపిస్తున్నారు. మా రాఘవయ్య, ఆ నేటప్పుడు ఆలోచించకనే గాని ఆచరణలో ఎవరికిగాని యిట్టివి తప్పవు సుమా!

* * *

కోవూరు పోలీసు:. మహబూబ్ సాహెబ్ సబ్ యిన్స్పెక్టరు తీగుంటపాడువెళ్ళి కమ్యూనిస్టుల కొరకు, యిక్కడ రహస్య సభలు జరుగుతున్నవని, ఫలాని ఫలాని వ్యక్తులు [illegible] రహస్యవార్త అందిచ్చారని బహిరంగంగా చెప్పి ఆవ్యక్తులను పట్టుకొని రమ్మన్నాడట. అది మొదలు ఆవ్యక్తులను కమ్యూనిస్టులు బెదిరిస్తున్నారట. అది స్వభావమేకదా? సబ్ యిన్స్పెక్టరు ఈ పొరపాటు పనిచేసినందుకు చింతిస్తూ ఆ యిద్దరు వ్యక్తులమీద ఒకదెబ్బ పడకుండా చేయవలసిన బాధ్యత తనపైన వేసుకోవలసి వుంటుంది.

## హెజ్ మోడీతో సంభాషణ

శివిమ్యాలబోర్డు మెంబరు, జమీన్‌దారీలరద్దు ప్రత్యేకాధికారి శ్రీ వి. హెచ్. హెజ్మోడీతో యీరోజు (5-8-49) నెల్లూరులో కలుసుకొని సంభాషించాను. వారిధోరణిజూడగా, మొదటి బ్యాచ్ జమీన్‌దారీలు స్వాధీనపెట్టుకొనుట 4, 5 మాసములలోపుగ జరగదని వూహించుకో వలసివుంది. వివరాలు వచ్చేవారం.

—నెల్లూరు వెంకట్రామానాయుడు.


కోవూరు

సీతారామాంజనేయ టాకీస్‌లో

**9-8-49 మంగళవారంనుండి**

ఆంధ్రదేశమంతటను శతదినోత్సవాలు జరిగి ప్రజలమన్ననలు పొందిన ప్రతిభావారి

# బాలరాజు

ప్రదర్శింపబడును

★

క్రొత్తయంత్రాలు * విశాలమైనతెర *

సుఖమయమైన సీట్లు * అంతా హాయినిచ్చే యేర్పాట్లు

★

నెల్లూరు వెంకటరెడ్డి

ప్రొప్రయిటరు.

# నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలు

(మొదటి పేజీ కొరవ)

విన్నావు. నీకు, దేనికి రెంటికీకూడా చెడ మార్గంలో క్యా-వు. ఆలోచించుకో, మళ్ళీఆలోచించుకో, ఇంకాఆలోచించుకో. తల్లిపాలు దాగి రొమ్ముగుద్దేవాడవంటావు. శాశ్వతంగా నిందలపాలైపోతావు. ఇన్నాళ్లు నిన్ను కమని సిగా చేసిన కాంగ్రెస్ సంస్థనా నీవు దెబ్బతీస్తావు? వద్దువాయనా వద్దు.

* * *

పెదారికట్ల:—కాంగ్రెస్‌అభ్యర్థి వైపు వీరారెడ్డి బరిలోకిపోయ్యాడు. ఏ. సి. రెడ్డి యిక్కడ చేసినకృషి ప్రశంసింపదగింది. కమ్యూనిష్టు అభ్యర్థిని విరమింపచెయ్యడమంటే అది యెంత దుర్ఘటమో ఆ పైవారికే తెలుసు. ఆక్కసిలో వుపసంహరించిన కమ్యూనిష్టుఅభ్యర్థి తండ్రి వుడమల గురవారెడ్డి, దేవిరెడ్డి శ్రీరాములురెడ్డిగారలు ప్రశంసాపాత్రులు. (మనలోమాట:- ఈ కమ్యూనిష్టు అభ్యర్థిగన విరమించుకోకుంటే మన వైపు వీరారెడ్డిగారికి డిపాజిట్టే గోయిందాగోవిందా, దేముడు మేలుచేశాడు.)

* * *

## కందుకూరు తాలూకా

కందుకూరు:—ఈతాలూకాలో అన్నిపోటీలు కొంచెం బలవత్తరమైనవైనా గెలుపు కాంగ్రెస్ కేమా తథ్యమే. కందుకూరుపల్లెల్లో కాంగ్రెస్ అభ్యర్థి రావి అప్పయ్యనాయుడుతో, జిల్లా కాంగ్రెసు సంయుక్తకార్యదర్శి దివి కొండయ్య బి. ఏ. బి. ఎల్. గారి తమ్ముడు పిచ్చయ్య ఎల్ ఎల్. బి. సోషలిస్టుపార్టీ పేరుతో పోటీచేస్తున్నాడు. తన అన్నను నియమించినప్పుడు మాత్రము మానుకొని, యితరులను నియమించినప్పుడుమాత్రం పోటీకేయ పూనుకోవడంలో పార్టీ తత్వంకంటే వ్యక్తిత్వంతోనే యిది ప్రవర్తింపబడ్డదని అర్థమౌతున్నది. పోటీకిదిగిన పిచ్చయ్య చాలాకూడా 'లా' చదివినవాడే. ఇంత పేరున్న కుటుంబమే. రాజకీయరంగంలో వా మ్యోకొండంతోటి తప్పుదారిన ప్రవేశించడము మాత్రం హర్షింపదగింది గాదు. ఇప్పుడుగన ఈ కుటుంబం కాంగ్రెసును బలపరచివుంటే ఎంతో ముందుకు పోవడానికి అవకాశాలుండేవి. కొండయ్య తొందరపాటే. ఇంతమాత్రం ఆలోచించలేకపోవడం విచారణీయమే. ఇప్పటికిమాత్రం మునిగిపోయింది ఏమున్నదిలెండి! కొండయ్య తన్నుతాను రక్షించుకోడానికైనా తమ్ముణ్ణి విరమింపచేస్తాడని కోరుతున్నాము.

* * *

సింగరాయకొండ:- ఎవటి పక్షంలో తమ్మిన పట్నా నిరంతర మత్స్య విహార పారీణ అబ్బయ్య నాయుడుగారి ఆత్మదూరి పనిచేస్తున్నది. పాపం! చాలా కాలంగా ఎలక్షన్ కలహ భోజనం లేకుండా పోవడం — యిన్నాళ్లకు దొరకడం ఎంతో సంతోషంగావుండి వుంటుంది. నాయుడుగారూ! కాంగ్రెస్‌తోనే కొంటున్నావు. సంతోషమేగాని, కమ్యూనిస్టు పక్షంలో చేరి ఆగాలము వస్త్రరాలు కార్మికులకు పంచిపెడితే ఎంతో బాగుంటుంది. కాని నీవేమి చేస్తున్నావో నీకే తెలియకుండా సంచరిస్తున్నావంటే నవ్వువస్తుంది. నాయుడుగారు ప్రత్యక్షంగా రంగంలోకి దూకితే 'సరసరని కాంగ్రెసర చక్రవర్తి' మన దేవరపల్లి కూడా అడుగు కదపవలసి వుంటుంది. అంతేగాని కాంగ్రెస్‌కు గెలుపును గూర్చిన సంశయం ఏమాత్రమున్నాలేదు.

* * *

## కావలితాలూకా

బలదంకి:— ఇక్కడ మూడుపోటీలున్నా కొంచెం తీవ్రమైనదే. బలదంకి ఫిర్కాలో మొదటినుండి కాంగ్రెస్‌కు అండగావున్న కమ్మవారంతా కమ్మును సెలక్టుచేయలేదని ఎదురుతిరిగివున్నారు. యిక్కడ కమ్మవారంటే వ్యక్తిత్వం కల్గినవారుగాని అంత గుడ్డివారు కారు. కావున తిప్పారెడ్డి రామిరెడ్డిని సెలక్టుచెయ్యడంలో వారేమన్నీ విచారించవవసరములేదు. రెండుపార్టీలుంటే జడ్జి రెండుపార్టీలకూ అనుకూలంగా తీర్పుచెప్పగలడా? ఒకపార్టీకి అనుకూలంచేస్తే, రెండవపార్టీ కోర్టును ధిక్కరించవలసిందేనా? కావున ఎవరుఅభ్యర్థి, ఓటరులు ఈ రహస్యాన్ని గమనించి కులముల, వ్యక్తులతారతమ్యాలను మరచిపోయి కాంగ్రెసునే బలపరచాలని కోరుచున్నాము—

* * *

కావలి:—కాంగ్రెస్‌అభ్యర్థికి పోటీగా ఆదెప రెడ్డిని నిలబెట్టారు. వీరిచుట్టున్న వుపగ్రహాలే ఇంకా మెత్తబడడంలేదు. వెంకారెడ్డి సత్యాగ్రహి, వెయ్యిరూపాయలు జుల్మానా చెల్లించినవాడు. అలాంటివ్యక్తిని పెట్టలేదని కొందరికికడుపుమంట. వెంకారెడ్డిని పెట్టినప్పుడుగూడా యిలాంటివ్యతిరేక పక్షమే మరొకటుంటుందిగదా? ఒకవ్యక్తిని పెట్టలేదనే కారణంతో వ్యతిరేకించడం సబబుగాదు. ఎట్లయినా ఆదెపరెడ్డిగారిని విరమింపజెయ్యడం శతవిధాలశ్రేష్టం. చదువుకున్న కావలిలో కాంగ్రెసువ్యక్తి దెబ్బతిన్నాడంటే శాశ్వతనష్టమేర్పడుతుంది. కావున వ్యక్తితారతమ్యాలు, ఈర్ష్యాసూయలు మరచిపోయి కాంగ్రెసు అభ్యర్థినే గెలిపించండి

* * *

బోగోలు:- పకాయిఫిర్కా వాడైన వంటేరు వరదారెడ్డిగారిని పెట్టినాలేదని అభిమానవారికి కొందరికిగుర్రు. ఇట్లా కారణాలు వెదుక్కుంటే ప్రతిపోటూరాదా? బలరామరెడ్డిగారు సౌమ్యుడు. కాంగ్రెసుపట్ల తత్వం లేనివాడని మావూహా. అందరూముక్కరించి కాంగ్రెసును గెలిపించేటట్టుచూడమని మాసలహా.

* * *

## కోవూరుతాలూకా

కోవూరు:- సన్నపురెడ్డి శంకరరెడ్డి యిక్కడ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నాడు. కాంగ్రెస్ నియమించింది కాబట్టి కాశయ్య విశాలమైన కాంగ్రెస్ వాదికిందనే లెక్క. ఎవరేం చెప్పినా, అంతకుముందు కాశయ్యమీద ఎన్ని చార్జీలున్నా అవన్నీ మరచి పోవలసిందే. శంకరరెడ్డిని వెనక వేసుకొని ఖద్దరు దారులు ప్రచారం చేయడం ఏమాత్రం సబబుగాదు. ముందు కాంగ్రెస్ అభ్యర్థి కాశయ్యను గెలిపించి, తర్వాత మాట్లాడండి. ఇక్కడ కాశయ్య వ్యక్తిగాదు. కాంగ్రెస్ సంస్థ నియమించిన అభ్యర్థి. ఇక్కడ యీర్ష్యాసూయలన్నీ వ్యక్తిగతమైన కాశయ్యమీదనే గాని, కాంగ్రెస్ అభ్యర్థిమీద కాదనేది ధర్మసూక్ష్మ మెరిగిన పెద్దలనడిగి తెలుసుకోండి. చంద్రశేఖరరెడ్డిగారికి మా ప్రత్యేక సలహా ఏమిటంటే, కాశయ్యను కొట్టాలనుకున్న దెబ్బంతా కాంగ్రెస్ మీద పడుతుంది. దాని ప్రతిబింబం చంద్రశేఖర రెడ్డికి తగులుతుంది. కాశయ్యను కొట్టాలనుకుని మనం దెబ్బతినడం ఎంతధర్మమో ఆలోచించండి. ఇంతకంటే చదువుకొన్నవారికి, తెలివిగల్లవారికి చెప్పవలసిన దేమున్నది?

* * *

బుచ్చి:- ముస్లింకుటుంబు పోటీ లేకుండా అన్నారిసాహెబొచ్చారు. జనరల్ సీటులో కాంగ్రెస్ అభ్యర్థి నెల్లూరుదశయ్యకుపోటీ క్రాంతేరు బస్వారెడ్డి శంకరయ్య. వీరు కమ్యూనిష్టు. రైలు

—కొరవ 6- వ పేజీలో


నెల్లూరు మణిటాకీస్‌లో ★ 26-8-49 తేదినుండి

భక్తి - జ్ఞాన - వైరాగ్య - సాధకమగు

మురళీ పిక్చర్స్‌వారి



భక్త శ్రీయాళ



చూడండి — తరించండి

★

సుందరమ్మ - ఋష్యేంద్రమణి - సి. యస్. ఆర్. - గగ్గయ్య. - నటించారు.

రచన: కవిచంద్రుడు.

డైరెక్టరు: జి. ఆర్. రావు.


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore